## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/81/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 13.10.2021 (బుధవారం) నుండి 17.10.2021 (ఆదివారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## హెచ్చరిక:

- రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో శనగ, వేరుశనగ, జొన్న, పెసర, మినుము, ఆవాలు, కంది మరియు ఆముదము పంటలను విత్తుకోవాలి.

## వరి

- వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు వ్యాప్తిచెందకుండా నివారించుటకు 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో మానిపండు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు 1 మి.లీ. ప్రొపికోనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో అగ్గితెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వరిలో అగ్గి తెగులు



వరిలో మానిపండు తెగులు

## ప్రత్తి

- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ + 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కాయ కుళ్ళు తెగులు మరియు బ్యాక్టీరియా నల్ల మచ్చ తెగులు సోకుటకు అనుకూలం, నివారణకు 10 లీటర్ల నీటికి 1గ్రా. పొషామైసిన్ లేదా 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మరియు 30 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును కలిపి 15 రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారి చేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారతాయి. నివారణకు 10 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ మరియు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో గూడు రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## కంది

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో ఫైటోప్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట వ్యాప్తి నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- గత వారం రోజులుగా కురిసిన వర్షాల వలన మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్‌ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

## బత్తాయి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో బత్తాయిలో పూత, పిందె, కాయలు రాలే అవకాశం ఉన్నది. నివారణకు 100 గ్రా. కార్బండజిమ్ మరియు 1.5 గ్రా. ప్లానోఫిక్స్ మందును 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- బత్తాయిలో మంగును కలుగచేసే నల్లి నివారణకు 1 మి.లీ. స్పైరోమెసిఫెన్ లేదా 3 మి.లీ డైకోఫాల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## జామ

- అధిక వర్షాల వలన జామలో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నది కావున వర్షపు నీరు మొక్కల మొదళ్ళ దగ్గర నిల్వ ఉండకుండ చూసుకోవాలి మరియు నివారణకు మొక్క మొదళ్ళలో 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి మొదళ్ళు తడిచేలా పోయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
- గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
- ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXII/81/2021

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

## FROM DATE: 13.10.2021 (Wednesday) TO 17.10.2021 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days heavy rains occurred at isolated places and light to moderate rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 28-35$^0$C and 19-26$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 32-35$^0$C and 21-28$^0$C respectively.

## Warning:

- Thunderstorm accompanied with lightning very likely to occur at isolated places over Telangana during next two days.

## Weather based Agromet Advisories

- Drain out the excess water from the fields of rainfed crops wherever heavy rainfall received.
- Take up sowing of Chickpea, Groundnut, Sorghum, Greengram, Blackgram, Redgram, Mustard and Castor crops where ever irrigation facility is available.

### Rice

- To control the incidence and further spread of Bacterial Leaf Blight (BLB), spray Agrimycin @ 0.4 g or Plantomycin@ 0.2g per litre water.
- Prevailing weather conditions are congenial for incidence of False smut disease in rice. To control, spray Propiconazole @ 1 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.



Blast disease in Rice



False smut disease in rice

## Cotton

- Prevailing weather conditions are congenial for incidence of Leaf spot and Sucking Pests in cotton. To control, spray Carbendazim @ 1 g + Acephate @ 1.5 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Boll Rot and Black arm disease in Cotton. To control, spray Paushamycin @ 1 g or Streptocycline @ 1 g and Copper oxy chloride @ 30 g per 10 liter of water thrice at 15 days interval.
- Reddening of leaves is noticed in cotton. To control spray Magnesium Sulphate @ 10 g and Zinc Sulphate @ 2 g per liter of water twice in 10 days interval.
- Prevailing weather conditions are congenial for incidence of flower drop and boll drop in cotton. To control spray Planofix @ 2 ml per 10 liters of water twice at 10 days interval.

## Redgram

- Prevailing weather conditions are congenial for incidence of
  - Phytophthora wilt in redgram, to control soil drench with Copper-Oxy-Chloride @ 3 ml per liter of water.
  - Leaf spot in redgram. To control, spray Carbendazim @ 1 g per liter of water.

## Vegetables

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Prevailing weather conditions are congenial for Leaf spot in vegetable crops. To control, spray Carbendazim @ 1 g or Propiconazole @1 ml per liter of water twice in 15 days interval.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of bacterial leaf spot diseases in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 30 g + Plantomycin @ 1 g in 10 liters of water twice in weekly interval.

## Citrus

- Prevailing weather conditions are congenial for flower and fruit drop in citrus. To control, spray Carbendazim @ 100 g + Planofix @ 1.5 g per 100 liters of water.
- To control citrus mite, spray Spiromesifen @ 1 ml or Dicofol @ 3 ml per liter of water.

## Guava

- Prevailing weather conditions are congenial for Wilt disease in Guava. To control, avoid stagnation of water at the tree basin and take up soil drenching in the tree basin with Carbendazim @ 1 g per liter of water.

## Livestock & Poultry

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET, sheep pox and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**